నేడు మండలంలో మంత్రి ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 16: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలం లోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వనపర్తి నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రచారం చేయనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామి గురు వాలం ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు,అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్వీప్ ఓటరుపై అవగాహన

పట్టణంలో స్వీప్ ఓటరుపై ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

వనపర్తి,నవంబర్ 16: మున్సిపా లిటీలోని పలు వార్డుల్లో కలెక్టర్ ఆదేశా ను సారంగా స్వీప్ ఓటరుపై అవగాహన, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్, పీర్లగుట్ట వార్డుల్లో కార్యక్ర మాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వీప్ ఓటరుపై అవ గాహన కల్పిస్తున్న అధికారులు మాట్లాడుతూ.. 18ఏండ్లు నిండి ఓటు నమోదు చేసుకున్న ప్రతిఒక్కరూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటుహక్కును విని యోగిం చుకో వాలని కోరారు. ఉదయం 7గం టల నుంచి సాయింత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు వేయవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్ర మ్‌హింహారెడ్డి, మెప్మా మహిళా సంఘాల సభ్యురాళ్లు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది మెప్మా ఉద్యోగులు బాల రాజు, యువరాజు, సరస్వతి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3లక్షల నగదు పట్టివేత

పోలీసుల తనిఖీల్లో సీజ్ చేసిన నగదు

పెద్దమందడి, నవంబర్ 16: రానున్న ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు సరఫరాను అరికట్టేందుకు పోలీసులు బుధవారం రాత్రి మండలం లోని వెల్టూర్ చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.3లక్షలు పట్టుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు. అమరచింతకు చెందిన సందెపాగ కృపాదానం హైదరా బాద్ నుంచి అమర చింతకు వెళ్తున్న క్రమంలో ఆయన కారును తనఖీ చేయగా.. రూ.3లక్షలు లభ్యమయ్యాయని తెలిపారు. ఈ నగదుకు ఆధారాలు లేక పోషడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. రూ.50వేల కంటే ఎక్కువ డబ్బు ఉంటే వాటికి ఆధా రాలు చూపించాలని లేకపోతే సీజ్ చేయ నున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో కేంద్ర సాయుధ బల గాలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ

గోపా లేట, నవంబర్ 16: మండల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు గురు వాలం ఫిజియో థెపీ క్యాంపు నిర్వహిం చారు. క్యాంపును జిల్లా ఐడీ కోఆర్డినేటర్ యుగేందర్ ప్రాంభిం చారు. 18ఏండ్లలోపు దివ్యాంగ విద్యా ర్థులకు డాక్టర్ బాలకృష్ణ ఫిజియో థెపీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గురు వాలం అవసరమైన దివ్యాంగ విద్యార్థులకు మండల కేంద్రంలో ఫిజియో థెపీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచిం చారు. కార్యక్ర మంలో ఐఈఆ ర్‌పీలు నరేశ్, కృష్ణ, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్న డాక్టర్ బాలకృష్ణ

ఎన్నికల ఖర్చులను నమోదు చేయాలి

- వనపర్తి నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సోమేశ్ మిశ్రా
- పోటీలో ఉన్న అభ్యర్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష
- హాజరైన పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి

వనపర్తి, నవంబర్ 16: ఎన్నికలలో అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును నమోదు చేసుకో వాలని వనపర్తి నియో జకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సోమేశ్‌మిశ్రా తెలిపారు. గురువారం ఐడీవోసీ కార్యాల యం లోని వీడియో కాన్ఫరె న్స్‌లో నియో జకవర్గంలోని ఎన్నికల్లో పోటీచేసే ఎమ్మెల్యే అభ్యర్థులతో నిర్వహించిన సమీక్షా సమా వేశంలో జిల్లా పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ రక్షితాకృష్ణ మూర్తితో కలిసి వన పర్తి నియో జకవర్గ ఎన్నికల వ్యయ పరిశీ లకులు సోమేశ్ మిశ్రా పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ.. ఎన్ని కల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబం ధించిన నియమాలను కచ్చి తంగా పాటిం చాలని సూచిం చారు. అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల లెక్కల నిర్వహణ పద్ధలను తెలిపారు. ఖర్చుల నిమిత్తం బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల్లో చేసే ఖర్చుకు సరైన లెక్కలను అభ్యర్థి నామినేట్ చేసిన తేదీ నుంచి నిర్వహిం చాలని సూచిం చారు. ఎన్నికల ఖర్చుల లెక్కలు ఎన్నికల ఫలి తాలు ప్రక టించిన 30రో జులోగా జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాలని సూచించారు. అభ్యర్థి నిర్వహిం చా ల్సిన ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ పార్ట్-ఏ, పార్ట్ బి, పార్టీ -సీని వివరిం చా న్నారు. ఎన్ని కల్లో పోటీ చేసే అభ్యర్థికి ఎన్నికల సంఘం నిర్దేశిం చిన ఖర్చుల మొత్తానికి లోబడే ఉండాల న్నారు. అభ్యర్థులం దరూ నిజమైన సరైన ఎన్నికల ఖర్చులను ప్రతిరోజూ నమోదు చేసి, అందజేయాల న్నారు. అభ్యర్థులం దరికీ ఎన్నికల సంఘం తీసుకొ చ్చిన సీ విజిల్ యాప్ పని తీరును వివరిం చారు. అదేవి ధంగా ఎన్నికల్లో అభ్య ర్థులు ఏమైనా అనుమ తులు తీసుకో వాల్సి ఉంటే సువిధ ద్వారా అన్ని రకాల ఎన్నికల అనుమతు లను ఇవ్వబడుతా యన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టి బృందాలు 24గంటలు పర్యటిస్తుం టాయని తెలిపారు. ఎక్క డైనా ఎంసీసీ నిబం ధనలకు విరుద్ధంగా పాల్పడితే వాటిపై చర్యలు ఉంటా యన్నారు. కార్యక్ర మంలో వనపర్తి నియో జక వర్గంలో ఎన్ని కల్లో పోటీచేసే అభ్యర్థులు, జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ వెబ్‌లో ర్యాండమైజేషన్ సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన సమీక్షకు హాజరైన అధికారులు

రెండో ర్యాండమైజేషన్ పూర్తి

వనపర్తి, నవంబర్ 16: నియో జకవ ర్గంలో పోలింగ్ సిబ్బంది రెండో రాండమైజేషన్ విజయవం తుగా ముగిసిం దని కలెక్టర్ తేజస్‌నం ద లాల్ పవార్ పేర్కొన్నారు. గురు వారం ఐడీవోసీలోని ఎన్ఐసీఈ హాల్లో నిర్వహించిన ఆన్‌లైన్ వెబ్ ద్వారా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబం ధించి పీవోలు, ఏపీవోలకు నియో జకవర్గ ఎన్నిక పరిశీలకులు సోమేశ్ మిశ్రా సమక్షంలో రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. వనపర్తి నియోజకవర్గానికి పోలింగ్ సిబ్బంది కేటా యింపు పూర్తయి నట్లు తెలిపారు. మూడో ర్యాండమైజేషన్‌తో సిబ్బందికి పోలింగ్‌స్టేషన్‌లు కేటా యించనున్నట్లు వివరించారు. నియో జక వర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు 20శాతం అదనపు సిబ్బందితో కలుపుకొని 347మంది పీవోలు, అంతేమొత్తంలో ఏపీవోలు, ఇద్దరేసి వోపీవోలతో ఒక పో లింగ్ టీం ఉంటుం దని తెలిపారు. మరి కొంతమంది ఎంపి కైన సిబ్బందికి త్వరలోనే మరో విడుత శిక్షణ నిర్వహిం చ నున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈడీయం విజయ్, కలెక్టరేట్ ఏవో భానుప్రకాశ్ ర్యాండమైజే షన్ సిబ్బంది పాల్గొ న్నారు.

ఏ ఇద్దరు కలిసినా..

అదే ముచ్చట

- రాజకీయాల గురించే చర్చలు
- ఎవరు గెలుస్తారనే దానిపై ఆరా

పెబ్బేరు, నవంబర్ 16: నవంబర్ 30న జరిగే శాస నసభ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ చూసినా రాజకీయ వాతా వరణమే కని పిస్తోంది. ఎవరిని పలుక రించినా రాజకీ యాల గురించే మాట్లాడుతున్నారు. ఏ ఇద్దరు కలి సినా వారి బాగో గు కంటే ముందు రాజకీయాల ప్రస్తావనే వస్తోంది. ఇద్దరు స్నేహితులు కలిసినా.. బంధు వులు కలిసినా.. పరిచయం లేని వారు కలిసినా మొదట రాజకీయాలే! బస్సుల్లో, రైళ్లలో ప్రయా ణిం చే సైతం రాజ కీయ చర్చలే కలుపుతున్నాయి. మీ ఊర్లో ఫలాన అభ్యర్థి గెలుస్తాడా లేదా అంటూ ఆరాలు తీస్తున్నారు. రాజకీయాలపై చర్చ మొదలు పెడితే సమయం కూడా చూసుకోవడం లేదంటే అతిశయోక్తి కాదు. ఫలానా నియోజకవర్గంలో ఫలానా పార్టీ అభ్యర్థి పరి స్థితి ఏమిటనే విషయం ఇక్కడి నుంచే అంచనాలు వేస్తు న్నారు. కొందరైతే తమ బంధువులు, స్నేహితులకు ఫోన్‌లు చేసి వాకబు చేస్తున్నారు. తాము సేక రించిన సమా చారాన్ని ఇతరులతో పాలు పంచుకుం టు న్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో ఆసక్తికర విష యాలు కూడా ప్రచారంలోకి వస్తు న్నాయి. అభ్యర్థుల గుణగణాలు, వారి ఆర్థిక పరిస్థితులు, రాజకీయ నేపథ్యం, వ్యక్తిగత విషయాలు కూడా బయటి ప్రపం చంలో తిరు గతున్నాయి. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా సామాజిక మాధ్యమాల ద్వారా నిమిషాల్లో పాకిపో తున్నది. పుకార్లు కూడా షికారు చేస్తున్నాయి.

ఆ రెండు పార్టీల గురించే..

ప్రస్తుతం ఎన్నికల్లో పలు రాజ కీయ పార్టీల తోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా రంగం లోకి దిగారు. ఇందులో రెండు ప్రధాన పక్షాల గురించే చర్చలు ఎక్కువగా సాగుతున్నాయి. ఆ పార్టీల అభ్యర్థుల బలా బలాలు, గెలుపో టముల గురించే సర్వత్రా ఆసక్తి నెల కొంది. కొందరైతే ఇంకా ముందుకెళ్లి పందేలు కూడా కాస్తున్నారు. ఆ అభ్యర్థి గెలుపో టములపైనే కాదు మెజా రి టీపై కూడా కాయ్‌రాజా కాయ్ అంటున్నారు. అలాగే అధికారం లోకి ఏ పార్టీ వస్తుంది? ఎవరు సీఎం కుర్చీలో కూర్చొం టాలన్న చర్చలు కూడా బాగా సాగుతున్నాయి.

పనులు చేసే వారికే ఓట్లు..

ప్రజల మధ్యన ఉంటూ నిత్యం వారి అవసరాలు తీర్చే వ్యక్తులనే ఎన్నుకో వా లన్న నిర్ణయాన్ని ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పేదలకు అండగా ఉంటూ.. వారి సంక్షేమానికి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్నే మళ్లీ గట్టెక్కిం చాలని భావిస్తున్నారు. అడగకుం డానే అవసరాలు తీరుస్తూ, ప్రజలకు అండ దం డించే సర్కారుకే జై కొట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రస్తుత ప్రచార ఘట్టాల్లో ఇరు పార్టీల అభ్యర్థులు హోరా హో రీగా తల పడుతు న్నట్లు కని పిస్తున్నది. ఈ నేపథ్యంలో ఎవరికి ఓటేస్తే తమ బతుకులు బాగు పడతాయో ఇప్పటికే ఓటర్లు ఒక నిర్ణయాని కొచ్చినట్లు కని పిస్తోంది.